# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.05-09-2018.**

## అనుమానంతో భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.79/ 2015 సెక్షన్ 498 (ఏ), 302 ఐ.పి.సి.** నిందితుడైన కృష్ణాజిల్లా ముదినేపల్లి మండలం, పెయ్యేరు గ్రామానికి చెందిన బొల్లు రాజేష్ (40)పై ది.05.09.2018న మహిళా సెషన్స్ న్యాయస్థానంలో నేరం రుజువైనందున నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడు పెయ్యేరు గ్రామానికి చెందిన బొల్లు రాజేష్ అదే గ్రామానికి చెంది తిరుపతమ్మను సుమారు 15 సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో వివాహం చేసుకోవడం జరిగింది. వీరికి ఇద్దరు మగపిల్లలు మరియు ఒక ఆడపిల్ల ఉన్నారు. నిందితుడికి చేపల వేట జీవనోపాధి కాగా భార్య తిరుపతమ్మ ఇంటింటికి తిరిగి అల్యూమినియమ్ పాత్రలను విక్రయిస్తుంది. కొంత కాలం భార్యాభర్తలు ఇరువురు సఖ్యతగా ఉన్న ఇద్దరికీ మధ్య మనస్పర్ధలు చోటుచేసుకున్నాయి. నిందితుడు రాజేష్ తరచూ భార్య తిరుపతమ్మపై అనుమానం పడుతూ అమెను శారీరకంగా మరియు మానసికంగా వేధింపులకు గురి చేయడం మొదలుపెట్టాడు. భర్త వేధింపులు తట్టుకోలేక తిరుపతమ్మ తన పుట్టింటికి వెళ్ళిపోయి గత 4 సంవత్సరాలుగా అక్కడే జీవిస్తుంది. ఈ క్రమంలో ది.4.7.15న అత్తమామల ఇంటికి వెళ్లిన రాజేష్ తన భార్య తిరుపతమ్మను కాపురానికి రమ్మనగా ఇందుకు తిరుపతమ్మ నిరాకరించడం జరిగింది. దీంతో రాజేష్, తిరుపతమ్మను తిడుతూ కత్తి తీసుకుని ఆమెను హత్య చేస్తానని వెంబడించగా జరుగుతున్న సంఘటనను గమనించిన చుట్టు ప్రక్కల నివాసితులు అతని ఆపి ఇరువురికి సర్ధిచెప్పి రాజేష్‌తో తిరుమపత్మను పంపిచండం జరిగింది. ఆ రాత్రి బాగానే ఉన్న రాజేష్ మరుసటి రోజు ది.5.7.15న తిరిగి తిరుపతమ్మను అనుమానించి గొడవపడి ఆమెను కొట్టగా తిరిగి తిరుపతమ్మ తన పుట్టింటికి రావడం జరిగింది. అదేరోజు సాయంత్రం తిరుపతమ్మ పుట్టింటికి వచ్చిన రాజేష్ తనతో కాపురానికి రావాలని గొడవడగా ఇందుకు తిరుపతమ్మ నిరాకరించింది. దీంతో రాజేష్ ప్రక్కనే ఉన్న పచ్చడి బండ తీసుకుని తన భార్య తిరుపతమ్మ తలపై రెండుసార్లు కొట్టడంతో తలపగిలి తీవ్ర రక్తస్రావంతో ఆమె మృతి చెందడం జరిగింది. అనంతరం అక్కడి నుండి రాజేష్ పారిపోయేందుకు ప్రయత్నించడంతో చుట్టు ప్రక్కల స్థానికులు వెంబడించి అతని పట్టుకుని పోలీసులకు అప్పగించడం జరిగింది. జరిగిన సంఘటనపై హత్యకు గురైన తిరుపతమ్మ అమ్మగారైన మద్ది కృష్ణమ్మ ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.రామ్‌కుమార్ గారు కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ కేసులో 10 మంది సాక్షులను విచారించగా ప్రాసిక్యూషన్ తరపున గరిమెళ్ళ దైవప్రసాద్ గారు వాదించడం జరిగింది. ఈ కేసులో నిందితుడైన బొల్లు రాజేష్‌పై ది.05.09.2018న నేరం రుజువు కావడంతో మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎం.భబిత గారు నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.3 వేల జరిమానా విధిస్తూ విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఈ కేసును సిఎమ్ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారు కేసును పర్యవేక్షించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించడం జరిగింది.

---xx---